19

# సంగతులను అవలోకనంలో ఉంచుట

## (4:1-11)

ఏడు సంఘాలను గూర్చి మన స్టడీలో, క్రైస్తవులు గతంలో హింసింపబడ్డారని చూచాం (2:13; 3:8), ప్రస్తుతంలో హింసింపబడ్డారు (2:9; 3:9), భవిష్యత్తులో యింకా అధికంగా హింసింపబడతారు (2:10; 3:10). క్రైస్తవుల కొరకు కాచుకొనియున్న శ్రమలు 6వ అధ్యాయంలో దానివెంట అధ్యాయాలలోను సంక్షిప్తంగా వర్ణించబడ్డాయి. ఏదియెలాగున్నా, రాబోయే బోధలను క్రీస్తు బయలుపరచక ముందు, 4, 5 అధ్యాయాలలో ప్రతిదీ అవలోకనములో ఉంచారు.

ప్రకటన యొక్క ఈ కీలక అధ్యాయాలలో, కన్పించేవాటికి భిన్నంగా - దేవుడు యింకను తన సింహాసనము మీదనే ఉన్నాడు, సమస్తాన్ని వశంలో ఉంచుకొన్నది దేవుడే, రోమా చక్రవర్తి కాదు. పైగా, దేవుని ఏర్పాట్లు ఆయన ఉద్దేశాలు చివరికి సమస్తము ఆయన ప్లాన్ల ప్రకారమే జరుగుతాయి.

ఆలాటి దృష్టి నేడు అవసరం. కొందరు యిప్పుడు హింసింపబడుతున్నారు, మొదటి శతాబ్దంలోని క్రైస్తవులు హింసింపబడినట్టే. అనుదిన జీవిత సమస్యల్లో కొందరు మునిగిపోతున్నారు. ఇంకను యితరులు "ఐహిక విచారంలోను ధన మోహంలోను పడి" గ్రుడ్డివారైపోతున్నారు (లూకా 8:14). అప్పటికప్పుడు, మనలో ప్రతి ఒక్కరు దేవుని సింహాసనము ఎదుటికి వచ్చి నిజంగా జీవితమంటే ఏమో చూచుకోవాలి.

4, 5 అధ్యాయాలు మనలను దేవుని సముఖానికి తోడుకొని వస్తాయి. మన జీవితాలను ఎలా క్రమ బద్ధంగా నిలుపుకోవాలో చూచుకోడానికి లేఖనములను భక్తితో సమీపించు.

### చుట్టుకంటె - పైకి చూడు (4:1, 2ఎ)

భూమిమీద దుష్టత్వం విజృంభించింది, అది శక్తివంతమైనట్టు కన్పిస్తుంది. మంచితనము వికసించబడుతూ బలహీనమైనది గాను, సులభంగా లోబడేదిగాను కన్పిస్తుంది. ఆలాటి దృష్టిని మార్చడానికి గాను, యోహాను పైకి చూడవలసియుంది.

ఈ సంగతులు జరిగిన తరువాత నేను చూడగా,[1] అదిగో పరలోకమందు ఒక తలుపు తెరువబడియుండెను. మరియు నేను మొదట వినిన స్వరము బూరధ్వనివలె నాతో మాటలాడగా వింటిని. ఆ మాటలాడినవాడు – ఇక్కడికి ఎక్కి రమ్ము; ఇకమీదట జరుగవలసినవాటిని నీకు కనుపరచెదననెను. వెంటనే నేను **ఆత్మ**వశుడనైతిని. అదిగో పరలోకమందు ఒక సింహాసనము వేయబడియుండెను (1, 2ఎ వచనాలు).

"ఈ సంగతులు జరిగిన తరువాత" అంటే సహజమైన భావమేమంటే "దాని ఏడు ఉత్తరాలతో కూడిన దర్శనము జరిగిన తరువాత" అని.[2] "ఈ దర్శనపు సంగతులు జరిగిన తరువాత" అని NCV అంది. ఉన్నట్టుగానే సంగతులను యోహానుకు చూపిన తరువాత, యిక జరుగబోయే సంగతులను అతడు చూడాలని యేసు కోరారు. ఈ విధంగా రెండవ దర్శనం పరిచయం చేయబడింది.

యోహాను పైకి తేరి చూచాడు, "పరలోకమందు ఒక తలుపు తెరువబడియుండెను." తలుపు తెరువబడియుండినా, అందులోగుండ ప్రవేశించాలని అనుకోలేదు కాని అతడు ఆహ్వానం కొరకు కనిపెట్టాడు. బూరవంటి ధ్వని[3] వినిపించింది. "మనుష్యకుమారుని పోలిన ఒకని" (1:13) చూచిన దర్శనంలో తొలుత అతనితో మాట్లాడిన స్వరము అది (CEV) "ఇక్కడికి ఎక్కిరమ్ము; ఇకమీదట జరుగవలసినవాటిని నీకు కనుపరచెదనని" ఆ స్వరము అతనిని ఆహ్వానించింది.

"ఇకమీదట జరుగవలసినవాటలో" సంఘం కొరకు ఏమి భద్రపరచబడి ఉంది, తన పాపముల నిమిత్తం రోమా ఏమి కోయబోతుంది, లోకం ఎలా అంతం చేయబడుతుంది, రాబోవు లోకం ఎలా ఉండబోతుంది అనే సంగతులు చేర్చబడ్డాయి. ప్రకటన "ఏమి జరుగవచ్చునో కాదు," "ఏమి జరుగవలసియుందో" అని. అవి జరగాలి, అవి జరుగుతాయి, ఎందుకంటే, "అవి దేవుని చిత్తము యొక్క కార్యమైయుంది."[4]

అతని అభిలాష బాధాకరమయ్యింది, యోహాను స్వయంగా "ఆత్మవశుడయ్యాడు"[5] బదులివ్వడానికి సిద్ధంగా ఉన్నాడు. వెంటనే, తెరువబడిన ద్వారం గుండా పరలోకమందున్న సింహాసనం యెదుటికి అతడు కొనిపోబడ్డాడు![6]

యోహాను ఏమి చూచాడో గుర్తించక ముందు, క్రైస్తవులు అనుభవిస్తున్న శ్రమలు బాధలపై యోహాను సరియైన అవగాహనను పొందిన విధానాన్ని నొక్కి చెప్పడానికి కొంతసేపు ఆగుదాం. అతని కన్నులు క్రైస్తవుల బలహీనతలమీదను రోమీయుల బలముమీదను నిలుపబడినంత కాలం, ప్రతిదీ అతనికి నిరీక్షణా రహితంగా కన్పిస్తునే ఉంటుంది. తన దృష్టి పరలోకమునకు మార్చబడినప్పుడు మాత్రమే, పరిస్థితిని దేవుని దృష్టినుండి చూడడం జరుగుతుంది. అతని మనోభావన మారుతుంది.

మన కన్నులు ఈ లోకముతో నింపబడినప్పుడు, అందులో మునిగిపోవడం సులభం. వార్తలు విన్నా, వార్తా పత్రికలు చదివినా ఎంతో క్రోధము, ద్వేషము, శుద్ధ నీచత్వము లోకంలో ఉన్నట్టు వినడానికి నేను భయపడతాను. సమాజ వికృత రూపంతో పాటు వ్యక్తిగత సమస్యలు మనలను కబళిస్తాయి: డబ్బు సమస్యలు, కుటుంబ కష్టాలు, కలతచెందిన బాంధవ్యాలు, ఉద్యోగ ఒత్తిళ్లు, వ్యాధి, మరణం. సమస్యలు మనలను అణచుతున్నప్పుడు మనం ఏమి చేయాలి? యోహానువలె, మనం పైకి చూడవచ్చు.

యోహాను ఏమి చూచాడో దానిని నేడు మనం కూడ చూచి ఆదరణ పొందేటట్లు దేవుని సింహాసనం ఉన్న గది తలుపును ప్రభువు తెరిచి ఉంచాడు!

## లోక వికారానికి బదులు - దేవుని అద్వితీయతను చూడు (4:2-8)

పరలోకానికి యోహాను కొనిపోబడినప్పుడు ఏమి చూచాడు? ఆ దర్శనం నీ హృదయాన్ని నింపనిమ్ము:

> వెంటనే నేను **ఆత్మ**వశుడనైతిని. అదిగో పరలోకమందు ఒక సింహాసనము వేయబడియుండెను. [7] సింహాసనమునందు ఒకడు ఆసీనుడైయుండెను, ఆసీనుడైనవాడు, దృష్టికి సూర్యకాంత పద్మరాగములను పోలినవాడు; మరకతమువలె ప్రకాశించు ఇంద్రధనుస్సు[8] సింహాసనమును ఆవరించియుండెను. సింహాసనముచుట్టు ఇరువది నాలుగు సింహాసనములుండెను, ఈ సింహాసనములందు ఇరువదినలుగురు పెద్దలు[9] తెల్లని వస్త్రములు ధరించుకొని, తమ తలలమీద సువర్ణ కిరీటములు[10] పెట్టుకొన్నవారై కూర్చుండిరి. ఆ సింహాసనములోనుండి మెరుపులును ధ్వనులును[11] ఉరుములును బయలుదేరుచున్నవి. మరియు ఆ సింహాసనము ఎదుట ఏడు దీపములు[12] ప్రజ్వలించుచున్నవి; అవి దేవుని యేడు ఆత్మలు. మరియు ఆ సింహాసనము ఎదుట స్ఫటికమును పోలిన గాజువంటి సముద్రమున్నట్టుండెను. ఆ సింహాసనమునకు మధ్యను[13] సింహాసనము చుట్టును, ముందు వెనుక కన్నులతోనిండిన నాలుగు జీవులుండెను. మొదటి జీవి సింహమువంటిది; రెండవ జీవి దూడవంటిది; మూడవ జీవి మనుష్యుని ముఖము వంటి ముఖముగలది; నాలుగవ జీవి యెగురుచున్న పక్షిరాజు వంటిది. ఈ నాలుగు జీవులలో ప్రతి జీవికి ఆరేసి రెక్కలుండెను, అవి చుట్టును రెక్కల లోపటను కన్నులతో నిండియున్నవి. అవి – భూతవర్తమాన భవిష్యత్కాలములలో ఉండు సర్వాధికారియు దేవుడునగు **ప్రభువ** పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, అని మానక రాత్రింబగళ్లు చెప్పుచుండును (2–8 వచనాలు). (పేజీ చూడు 71.)

వివరాల వల్ల కలతపడనక్కర లేదు. ఇరవై నలుగురు పెద్దలెవరు, గాజువంటి సముద్రము యొక్క ప్రాముఖ్యత ఏమి, నాలుగు జీవుల యొక్క అర్థము వాటి ఉద్దేశమేమి అనేవాటిమీద వ్యాఖ్యానకర్తలు సతమతమయ్యారు. ఆ వివరాలమీద నొక్కి చెప్పడం అసలు పాయింటును మిస్ చేయడమే ఔతుంది. ఆ దృశ్యము కండ్లను మిరుమిట్లు గొల్పునట్లు చేసి, ఊహను తడబడునట్లు చేయడానికే చిత్రింపబడింది. దేవుని మహా గొప్ప స్థితికి ఆశ్చర్యపోడానికే అది మనకొరకు భద్రపరచబడింది!

దాన్ని ముగించడానికి ముందుగా, ఉపయోగింపబడిన గురుతుల సాధ్యమైన ప్రాధాన్యతలో మనం కూడ కుస్తీపడదాం. ఏదియెలాగున్నా, అన్నిటికంటె ప్రాముఖ్యంగా, దర్శనాన్ని మొత్తంగా మనం చూడగోరతాం, అది యోహాను మీద ఏలాటి ప్రభావాన్ని కనుపరచుతుందో చూద్దాం. నిన్ను నీవు యోహాను స్థానంలో పెట్టుకొని, యోహాను ఏమి దర్శించాడో, అతడు ఎలా ఫీలైయుంటాడో యోచింప ప్రయత్నించు. నా మనస్సులో నేను దాన్ని చూచేది యిలా.

తాను ఏమి ఎదురు చూచాడో యోహానుకే తెలియదు, కాని ఆ మహిమ ఆ ప్రభావము

తాను ఊహించిన దానికంటె అత్యధికంగా ఉంది. ఆ తేజస్సుచే సగం గుడ్డితనం కలుగజేయబడి, ఆ దృశ్యముచే దిగ్భ్రమ చెందినవాడై తన యెదుటనున్న దృశ్యమేమో గుర్తించడానికి ప్రయత్నం చేసి ఉంటాడు.

రంగ స్థలం నడుమన గొప్ప సింహాసనముంది, సర్వశక్తుని వేదిక అది! ఆ సింహాసనమునుండి కంపించుచూ ఇంద్రధనుస్సు కండ్లు చెదిరే రంగులతో ఉంది. ఆ సింహాసనము చుట్టు చిన్నపాటి సింహాసనాలున్నాయి.[14] ఆ సింహాసనాల మీద వృద్ధులైన మనుష్యులు తెల్లని వస్త్రములును, బంగారు కిరీటములును ధరించుకున్నవారై యుండగా, ఒడిదుడుకుగానున్న వారి ముఖాలు పరలోక సంబంధమైన కాంతిలో జలకాలాడు తున్నాయి.

హెచ్చరిక ఏమియు లేకయే, అశుభమైన ఉరుముల గడగడ ధ్వనులు, తళతళలాడు మెరుపుల కాంతి సింహాసనమునుండి బయలువెళ్లుతున్నాయి. సింహాసనానికి దిగువ భాగాన ఏడు దీపాలు ప్రజ్వరిల్లుతున్నాయి. ఇవన్నీ చేరి యోహానును వణికిస్తున్నాయి లేక అదురుపెట్టిస్తున్నాయి. తనకును, అచ్చమైన శక్తికిని మధ్య విశాలంగా మెరిసే చోటుంది – ఆ దూరాన్ని బట్టి యోహాను ఆనందించి యుంటాడు అతని గుండె ఛాతిలోనుండి వెలుపలికి వచ్చేంత వేగంగా కొట్టుకొంటుంది.[15]

యోహాను కన్నులు సర్దుబాటు చేసికొనగా, అతని దృష్టి ఆ సింహాసనము చుట్టునున్న ప్రకాశం గుండా దూసికొనిపోయి, నాలుగు నమ్మశక్యం కాని జీవులను అతడు చూచాడు. వాటి రూపం అటు రమ్యంగాను, అపరిమితంగాను చిత్రమైనదిగా ఉంది. అన్నిటికి రెక్కలున్నాయి అవి కన్నులతో నిండియున్నాయి – రెప్పగొట్టకుండ, అన్నిటిని చూచే కన్నులు. ఆత్మ ద్వారా, అవి బహు ధైర్యముగలవియు, మహా జ్ఞానముగలవియు, అతి బలముగలవియు, విశ్వంలో బహు వేగవంతమునైన జీవులునైయున్నాయి. అప్పుడు అపొస్తలుడు వారి పాటను ఎరుగగలిగాడు. సింహాసనమందు ఆసీనుడైనవానిని వారు స్తుతించుచుండగా, వారి గీతము అపొస్తలుని ఆత్మను నింపింది: "అవి – భూత వర్తమాన భవిష్యత్కాలములలో ఉండు సర్వాధికారియు దేవుడునగు **ప్రభువు** పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు అని మానక రాత్రింబగళ్లు చెప్పుచుండును." యోహాను భక్తితో కూడిన భయముచేత జయింపబడ్డాడు.

ఆగి, 2నుండి 8వ వచనంవరకు చదువు మరియు ఆ దృశ్యాన్ని తిరిగి చెప్పడానికి చేసిన నా ప్రయాసను కూడ చదువు. అప్పుడు ఈ ప్రశ్నలను ఆలోచించు: ఆ దృశ్యం యోహాను మీద ఏలాటి ప్రభావాన్ని కనుపరచియుంటుంది? అది నీపై ఎట్టి యింప్రెషన్ను కలిగిస్తుంది? ఈ దృశ్యాన్ని నీవు ఆలోచిస్తుంటే నీ మనస్సుకు ఎలాటి మాటలు వస్తాయి: "మహిమ," "మిక్కిలి గొప్పయైన," "మహా వైభవం," "శక్తి," "బలములనేవే" వస్తాయి కదా? ఈ దర్శనంలోని ప్రాథమిక ఉద్దేశం మన మనస్సులోను, హృదయములోను దేవుని గొప్ప తనాన్ని నాటించాలనేదే! వివరాల్లోని ఉద్దేశం శ్రద్ధను లేక దృష్టిని తమవైపుకు త్రిప్పుకోవాలని కాదు, గాని భావాన్ని హెచ్చింప చేయాలనేదే.

ఇక్కడ ఆలోచింపవలసిన మరొక ప్రశ్న ఉంది: ఈ దర్శనము యోహానుమీద ఏ ప్రాక్టికల్ ప్రభావాన్ని కనుపరచింది? దేవుని మహిమను, శక్తిని యోహాను చూచిన తరువాత, రోముయొక్క శక్తిని గూర్చి మరల ఎన్నటికిని అలా తలంచడు. దేవుని

సింహాసనానికి పోల్చితే, డొమిషియన్ సింహాసనం చెత్తకుప్పలో పడవేసే వదులైన స్టూలు మాత్రమే. దేవుని మహిమ తరువాత రోము యొక్క వైభవం సన్నటి కాగితమును తళ తళ మెరయు సన్నని రేకు మాత్రమే. దేవుని శక్తికి వ్యతిరేకముగా రోమా సైన్యం క్రొత్తగా జన్మించిన శిశువువలె కేవలం నిస్సహాయమైనదైయుంది.

హాని చేయగోరెదు శక్తులు నీకు విరోధముగా వ్యూహములు పన్నుతుండగా క్రైస్తవులుగా జీవించడంలో ఉన్న యిబ్బంది మీలో అనేకులకు తెలుసు. కొందరికైతే, ఆ శక్తి వ్యతిరేకమైన ప్రభుత్వమే. ఇతరులకో, దయలేని ఉద్యోగాధికారి, అవిశ్వాసపరమైన కుటుంబం, సహకారము చూపని జంట, స్నేహ భావంతో ఉండలేని పొరుగువారు, లేక అండగా ఉండలేని స్నేహితులు. మన చేతులు బలహీనమైనప్పుడు, మన కాళ్లు తడబడుతున్నప్పుడు (గలతీ. 6:9; 2 థెస్స. 3:13), మన నేత్రాలను పైకెత్తి మరోసారి దేవుని మహిమను మనం చూడవలసి ఉంటుంది – సర్వశక్తిమంతుని, మనలను ప్రేమించి మనకొరకు లక్ష్యపెట్టు మహా దేవుని ప్రేమమయుడగు దేవుని మనం వీక్షించవలసి యుంటుంది (రోమా 8:35–39). లోకములో ఉన్న తక్కినదంతా – విశ్వములో ఉన్న మిగిలినదంతా – మన దేవుని ప్రక్కన వెలవెలబోతుంది. ఈ సత్యమునుండి బలమును ఆదరణను పుంజుకొందాం.

## విశ్వాన్ని ఏలేది - దేవుడు - నరుడు కాడని తెలిసికో (4:2-8ఎ)

ఇప్పుడు మనం దర్శనాన్ని మొత్తాన్ని ఒకటిగా చూచాం. ఇక వివరాలను చూద్దాం. సింహాసనం మీద ఆసీనుడైయున్నవాడు: "భూతవర్తమాన భవిష్యత్కాలములలో ఉండు సర్వాధికారియు దేవుడునగు **ప్రభువు**" (8సి వ.). ఆయన పరిశుద్ధాత్మలోను (4:5) మరియు (గొఱ్ఱెపిల్ల) యేసుతోను (5:13) ప్రస్తావించబడినందున, వర్ణింపబడిన ఈయన తండ్రియైన దేవుడైయున్నాడు.

తండ్రిని వర్ణించే అసాధ్యమైన సవాలును యోహాను ఎదుర్కొన్నాడు. "దేవుడు ఆత్మయై ఉన్నందున" (యోహాను 4:24ఎ), మరియు "ఏ నరుడును ఎన్నడును దేవుని చూచియుండ నందున" (యోహాను 1:18ఎ), యోహాను ఆయనను ఏ విధంగా వర్ణించగలడు? "దేవుడు వెలుగైయున్నాడు" అని యోహాను గతంలో వ్రాశాడు (1 యోహాను 1:5; 1 తిమోతి 6:16 చూడు). ఇందునుబట్టి తండ్రియైన దేవుని అతడు వెలుగులోను, రంగులోను వర్ణించాడు[16]: "ఆసీనుడైనవాడు, దృష్టికి సూర్యకాంత పద్మరాగములను పోలినవాడు; మరకతమువలె ప్రకాశించు ఇంద్రధనుస్సు సింహాసనమును ఆవరించి యుండెను" (3 వ.).

సూర్యకాంతము బాగుగా తెలిసిన ఆభరణం (యెహెజ్కేలు 28:13), ప్రధాన యాజకుని న్యాయ విధాన పతకములోను (నిర్గమ. 28:20; 39:13), నూతన యెరూషలేము యొక్క పునాదిలోను (ప్రకటన 21:18, 19) కన్పిస్తుంది. కొన్నిసార్లు సూర్యకాంతము పచ్చగా ఉన్నా, తేటైన రకము యోహాను మనస్సులో ఉన్నట్టుంది,[17] ఎందుకంటె, తరువాత అతడు పరలోక యెరూషలేమును గూర్చి వర్ణించినప్పుడు,

"దానియందలి వెలుగు ధగధగ మెరయు సూర్యకాంతమువంటి అమూల్య రత్నమును పోలియున్నది" అని అన్నాడు (21:11). ఇంద్రధనస్సులోని రంగులన్నిటిని ఆ ఘనమైన రత్నము ప్రకాశింపజేస్తుందని ఊహించితే నీవు ఎక్కువ తప్పుకు వెళ్లవు.[18] ధగ ధగ మెరయు సూర్యకాంతము దేవుని మహిమను (21:11బి), ఆయన పరిశుద్ధతను కూడ సూచింపవచ్చు.

పద్మరాగము కూడ బైబిలు కాలంలో గొప్పగా ఎంచబడిందే. అది కూడ ప్రధాన యాజకుని పతకంపై అమర్చబడిందే (నిర్గమ. 28:17; KJV), పరలోక పట్టణపు పునాదిలో భాగమే (21:20). నేడు దాన్ని కార్నేలియన్[19] అని పిలుస్తారని అనేకులు ఆలోచిస్తారు, అది ఎరుపు రంగులో ఉంటుంది, అంటే రూబీలా ఉంటుంది.[20] "ఒకని చేతిలో కార్నేలియన్ పట్టుకొనియుంటే, అగ్ని జ్వాల రాయి లోపల ఉన్నట్టు కన్పిస్తుంది."[21] ఆ రాయి దేవుని ఉగ్రత యొక్క అగ్నికి గురుతైయుండవచ్చు.

మరకతము అనేది నేడు కూడా అదే పేరుతో పిలువబడవచ్చు. మెరయు పచ్చ – దేవుని కనికరమును అది సూచింపవచ్చు.[22] ఇంద్రధనుస్సు అనే సింబాలిజమ్‌తో యిలాటి వ్యాఖ్యానం పొసగునదైయుంది. ఆదికాండం 6నుండి 9వరకు నోవహును, ఓడను గూర్చిన కథను తిరిగి చదువు, ఇంద్రధనుస్సు యొక్క ప్రాధాన్యత మీద దృష్టి నిలుపు (9:8–17).[23] ఇంద్రధనుస్సు దేవుని ఉగ్రతను, కనికరమును సూచిస్తుంది. ప్రత్యేకించి దేవుడు తన మాట నిలబెట్టుకుంటాడనడానికి ఇంద్రధనుస్సు రుజువుగా ఉంది: ఆయన నోవహుతో ఒక నిబంధన చేశాడు, ఆయన ఆ వాగ్దానాన్ని నెరవేర్చాడు. దేవుడు తమ్మును కాపాడి భద్రపరచతాడని బాధింపబడుతున్న క్రైస్తవులకు ఇంద్రధనుస్సు ఈ విధంగా అభయ మిస్తుంది.

5వ వచనం సింహాసనం మీద ఆసీనుడైనవానిని గూర్చిన అధికమైన అవలోకనాన్ని యిస్తుంది: "ఆ సింహాసనములోనుండి మెరుపులును ధ్వనులును ఉరుములును బయలు దేరుచున్నవి" (5ఎ వ.). దేవుడు ఆ కొండపై ప్రత్యక్షమైనప్పుడు – ప్రజలు భయంతో వణకిన సీనాయినొద్దకు మన మనస్సులు తిరిగి వెళ్లతాయి (నిర్గమ. 19:16). దేవుని శక్తిని, ప్రత్యేకించి ఆధిపత్యాన్ని గుర్తించనివానిని శిక్షించే ఆయన శక్తి ఉరుముల తుఫాను గురుతుగా ఉపయోగించబడింది (1 సమూ. 2:10 చూడు). 4వ అధ్యాయంలోని మెరుపులు, ఉరుములు భూమిపైకి రాబోయే తుఫానుకు ముంగుర్తులైయున్నాయి (8:5; 11:19; 16:18 చూడు).

"మరియు ఆ సింహాసనము ఎదుట ఏడు దీపములు ప్రజ్వలించుచున్నవి; అవి దేవుని యేడు ఆత్మలు" అని యోహాను తెలిపాడు (5బి వ.). ఆ "యేడాత్మలు" పరిశుద్ధాత్మ[24] "ఏడు దీపములు ప్రజ్వలించుటను" నీవు చదివినప్పుడు, ఏడు దీపములు[25] కలిగిన దీపస్తంభము ప్రత్యక్ష గుడారములోని పరిశుద్ధ స్థలములో వెలుగుకు మూలమైనదాన్ని నీవు ఆలోచన చేయవచ్చు (నిర్గమ. 25:31–37; 40:24). ఆత్మ సంబంధమైన వెలుగు కొరకు పరిశుద్ధాత్మ మనకు వాక్యమును అనుగ్రహించాడు (2 పేతురు 1:21; కీర్తన. 119:105)[26] దర్శనములో, ప్రజ్వలించు ఏడు దీపములు సింహాసనము యొక్క వైభవానికి చేర్చబడుతుంది.

తరువాతి వివరాలు పండితులను దిగ్భ్రమపరిచాయి: ఇరువది నలుగురు పెద్దలు మరియు నాలుగు జీవులు. అవకాశమున్న భావంతో పెనుగులాడుతుండగా, రత్నములు,

ఇంద్రధనుస్సు, తుఫాను, దీపములు దేవుని మహత్వమును చూపడానికి ఎలా గురుతులుగా నిలిచాయో అలాగే ఈ గురుతులకు కూడ అదే ఉద్దేశముందనే వాస్తవపు దృష్టినుండి మనం మళ్లకూడదు.

ఈ యిరువది నలుగురు వృద్ధులెవరు? "జయించు" క్రైస్తవులకు యేసు వాగ్దానం చేసిన మూడు దీవెనలను వారు పొందియున్నట్టు గమనించు: "వారు ఏలుతున్నారు" (2:26, 27; 3:21లను చూడు). వారు తెల్లని వస్త్రములను ధరించుకొనియున్నారు (3:5 చూడు), వారికి విజయ కిరీటములున్నాయి (2:10 చూడు). వారు విజయవంతులైన క్రైస్తవులను[27] రిప్రెసెంట్ చేస్తున్నట్టు నమ్మేలా అది నన్ను నడిపిస్తుంది. అప్పుడు 24 అనే సంఖ్య యొక్క ప్రాధాన్యత ఏమి? ఇది నెంబర్ 12 (సంపూర్ణతను చూపే సంఖ్య) రెండు[28]తో హెచ్చింపబడినప్పుడు, "మరణమువరకు నమ్మకమైనవారు" (2:10)[29] – ఇరవైనాలుగు మిగిలినవారినందరిని సూచిస్తుంది (రిప్రెసెంట్ చేస్తుంది).

ఏదియెలాగున్నా, ఈ సింబల్ యొక్క అతి ముఖ్యమైన విశేషం 10, 11 వచనాల్లో కన్పిస్తుంది: ఈ వృద్ధులు దేవుని యెదుట సాగిలపడి, తమ కిరీటములను ఆ సింహాసనముల యెదుట వేసి[30] "–**ప్రభువా,** మా దేవా, నీవు సమస్తమును సృష్టించితివి; ... గనుక **నీవే** మహిమ ఘనత ప్రభావములు పొంద నర్హుడవని" చెప్పారు (ఒత్తి పలకడం నాది). (పేజీ చూడు 73.) వారు అనుభవించిన మహిమ ఏదైనా తీసికోలేరు. కేవలం దేవుడు మాత్రమే స్తుతికి పాత్రుడు!

ఇప్పుడు దర్శనంలో బహు వింతైన భాగానికి వచ్చాం: నాలుగు జీవులు[31] అధికమైన రెక్కలు కన్నులు కలిగి ఉన్నాయి. (పేజీ చూడు 72.) వీరికి ముందుగా చెప్పబడినవారు "నాలుగు జీవులు" [నాలుగు జీవించు జీవులు] (4:6; LB) యెషయా 6 మరియు యెహెజ్కేలు 1; 10. ముందుగా యెషయా, యెహెజ్కేలు గతంలో చూచిన జీవుల యొక్క సంయుక్తమైన[32] నాలుగు జీవులు ప్రకటన 4వి. ("ప్రవచన దర్శనాల్లోని జీవులు" అనే చార్టు చూడు.)

ప్రకటన 4లోని వర్ణన యొక్క తొలి భాగం యెహెజ్కేలు దర్శనానికి సంబంధముంది: అక్కడ నాలుగు జీవులున్నాయి (యెహెజ్కేలు 1:5), అవి "కండ్లతో నిండియున్నాయి." యెహెజ్కేలులోని జీవుల "చక్రాలు" కూడ "కన్నులతో నింపబడియున్నాయి" (యెహెజ్కేలు 1:16–18). యెహెజ్కేలులోని జీవులలో ఒక్కొక్కదానికి నాలుగేసి ముఖాలున్నాయి (యెహెజ్కేలు 1:10), కాని ప్రకటన 4లోని జీవులలో ఒక్కొక్కదానికి ఒక్కొక్క ముఖమే ఉంది; కాని ముఖాలు మాత్రం[33] యెహెజ్కేలులో చెప్పబడిన ముఖాలే ఉన్నాయి: సింహము, దూడ,[34] మనిషి, పక్షిరాజు. ప్రకటన 4లోని మిగిలిన వర్ణన యెషయా దర్శనానికి సంబంధం కలిగియుంటుంది: జీవులలో ఒక్కొంటికి ఆరేసి రెక్కలు (యెషయా 6:2)[35] "పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడని" కీర్తించడం (యెషయా 6:3).

ఈ జీవులు ఎంత విశేషమైనవో ప్రతి వివరణ నొక్కి చెప్తుతుంది: అవి "కన్నులతో నిండియున్నవి" అంటే సర్వమును ఎరిగినవైయున్నాయి. అవి సింహమువంటి ధైర్యము గలవియు, ఎద్దువంటి బలముగలవియు, మనిషివంటి వివేకముగలవియు, పక్షిరాజువంటి వేగము గలవియునై యున్నవి.[36] రెట్టింపబడిన వాటి రెక్కలు యజమానుని సేవలో

ఎక్కడికైనా అతి వేగంగా వెళ్లగలిగేవై యున్నాయి.

నమ్మశక్యము కానట్టి ఈ జీవులు ఎవరు లేక ఏమి? యెరూషలేములోని జీవులు "సెరాపులు" అని పిలువబడ్డాయి (యెషయా 6:2, 6).[37] యెహెజ్కేలులోని జీవులు "కెరూబులు" అని మాటిమాటికి చెప్పబడ్డాయి. యెహెజ్కేలు 10లో (ప్రత్యేకించి 15, 20 వచనాలు చదువు)[38] సెరాపులు, కెరూబులు దేవుని సృష్టిలో బహు ఉన్నతమైనవిగా భావింపబడతాయి, దేవదూతలలో ప్రత్యేకించి రెండు రకాలు.[39] యోహాను జీవులు ఒకవేళ వారైయుండవచ్చు – లేక సర్వ సృష్టికి వారి సింబాలిక్‌గా ఉండవచ్చు.[40] వారు దేవుని శీలాన్ని జ్ఞాపకం చేసే కేవలం పరలోకపు వాసులైయుండవచ్చు.

వారు ఏమి చేశారు అనేదానికంటె వారు ఏమైయున్నారు అనేది అంత ముఖ్యమైనది కాదు. వారు ఎంత అధికార పూర్వకంగా కన్పించినా, తమకు తాము ఏ ఘనత తీసికోలేదు. సమస్త మహిమను వారు తండ్రికి ఆరోపించి: "సర్వాధికారియు దేవుడునగు **ప్రభువు** పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు" అని పలికారు!

ఇంకొక్క సంగతి గుర్తించిన తరువాత, మనం ఈ వివరాలను ముగించివేస్తాం. (ఈ వివరాలలో కూరుకొనిపోకుండ ఉండడం ఎంతో కష్టం!) ఇప్పటివరకు 6వ వచనంలో మొదటి భాగాన్ని కావాలనే విడిచిపెట్టాను: "మరియు ఆ సింహాసనము ఎదుట స్ఫటికమును పోలిన గాజువంటి సముద్రమున్నట్టుండెను."[41] సముద్రము అనే ఈ అలంకారం ప్రకటనలో తరచుగా వస్తుంది[42] ఇక్కడ అది యిలా గుప్తమైయుండవచ్చు: మనమింకను దేహములో ఉండగా, మనకును దేవునికిని మధ్య – గాజువంటి సముద్రము యోహానును సింహాసనమునుండి వేరుచేసినట్టు[43] అడ్డుగోడ ఉండవచ్చు. "కావచ్చు," "ఉండవచ్చు" అనే మాటలను పట్టించుకోకు. యోహాను చూచిన దర్శనాన్ని చూడు. "సముద్రము" అనే విస్తరించియున్న విశాలాన్ని గమనించు.

నిమ్మళమైన తటాకము ప్రక్కన నిలిచి గంభీరమైన వృక్షాలను, మహా గొప్ప పర్వతాలను, మేఘమయమైన ఆకాశాన్ని నేను తిలకించినప్పుడు భక్తి భావన కలిగింది. యోహాను చూచిన దర్శనం మరి యింకా ఎంతటి భక్తిని ప్రేరేపించునదైయుంటుందో: 24 సింహాసనాలను ఖ్యాతికెక్కినవారు అధిష్టించారు, నాలుగు మహా వింతయైన జీవులున్నాయి; మండుచున్న ఏడు దీపాలు, కన్నులు మిరుమిట్లు గొలిపే వెలుగుతో కూడిన మహా గంభీరమైన సింహాసనం, కీడును ముందుగా తెలిపెడు మేఘాలు, – గాజువంటి సముద్రము మీద తళుక్కుమనే మెరుపుల తళతళలు, ఎలాగున్నాయో!

ఈ దృశ్యాన్ని నీవు ఒకసారి చిత్రించుకో, దానికి కేంద్రబిందువు సింహాసనము అని గుర్తించు. "సింహాసనము" (లేక "సింహాసనములు") అనే పదం 4వ అధ్యాయంలో 14 సార్లు కన్పిస్తుంది.[44] ప్రతి ఒక్కటి ఆ సింహాసనానికి *సంబంధించినదిగా* కన్పిస్తుంది: యిరువది నలుగురు పెద్దలు "సింహాసనము చుట్టు" కూర్చుండియున్నారు (4 వ.); "సింహాసనమునుండి" మెరుపులు ధ్వనులు ఉరుములు (5 వ.); యేడు విధాల ఆత్మ గాజువంటి సముద్రము "సింహాసనము ఎదుట" (5, 6 వచనాలు); "సింహాసనమునకు మధ్యను సింహాసనము చుట్టును" నాలుగు జీవులు (6 వ.); ఆరాధన సింహాసనము వైపు మళ్లించబడింది (9, 10 వచనాలు).

“(ప్రకటన) గ్రంథం యొక్క ప్రధానమైన సిద్ధాంతం, క్రైస్తవ విశ్వాసమంతటికి కూడ కేంద్రమైనది పరలోకమందు ఆసీనుడైయున్న నిత్యుడగు దేవుడు, మహా విశ్వమంతటికి కేంద్రమైన అధికారియైయుండడమేనని” J. W. Roberts అన్నాడు.[45] డొమిషియన్ – తాత్కాలికంగా తన సింహాసనం మీద కూర్చుండడానికి దేవునిచే అనుమతి పొందాడు, కాని అతడు ఏ క్షణంలోనైనా తొలిగింపబడవచ్చు. దేవుని సింహాసనము ప్రతి సింహాసనము నకు పైగా ఉంది!

దాన్ని నేడు మనం అర్థం చేసికోవాలి. లోకంలో కొద్దిమందికి రోము కేంద్ర బిందువుగా ఉండియుండవచ్చు. అయితే అనేకులు సమానంగా అయోగ్యమైన వారి జీవిత కోర్కెలమీద ధనాభివృద్ధి, గౌరవం, అధికారం, ప్రజాభిమానం మీద దృష్టిని కేంద్రీకరించి ఉండవచ్చు. ఇతరులు ఈ జీవితపు అన్యాయాలమీద, విపత్తులమీద వారి కన్నులను జోడించి, మిగతావాటిని బహు తక్కువగా చూస్తుండవచ్చు. కొందరు ఈ జీవితాన్ని “దేనిని సూచించని ధ్వనితోను, అధిక కోపంతోను నిండినదై బుద్ధిహీనుడు చెప్పిన కట్టుకథవలె” చూస్తారంటే ఆశ్చర్యపోనక్కరలేదు.[46] దేవుని సింహాసనము జీవితానికి కేంద్రంగా లేకపోతే జీవితానికి అర్థముండదు.

కీర్తన రచయిత యిలా అన్నాడు, “యెహోవా రాజ్యము చేయుచున్నాడు ప్రభావమును ఆయన వస్త్రముగా ధరించియున్నాడు; యెహోవా బలము ధరించి బలముతో నడుము కట్టుకొనియున్నాడు” (కీర్తన. 93:1ఎ, బి). O. W. Holmes యిలా రాశాడు:

> ఉన్న సమస్తానికి ప్రభువైయున్నవాడు దూరంగా సింహాసనముపైనున్నాడు,
> సూర్య నక్షత్రాలలోనుండి నీ మహిమ మండుతోంది
> ప్రతి పరిధికి కేంద్రమును ఆత్మయునైయుండియు
> ప్రతి ప్రేమించే హృదయానికి ఎంత సమీపమైయున్నారో![47]

ఈ పాఠం యొక్క సవాలులలో ఒకటి దేవుని సింహాసనాన్ని మహా విశ్వానికి కేంద్రంగా చూడడం, – అప్పుడు ఆ సింహాసనాన్ని నీ జీవిత కేంద్రంగా చేసికొనడం – నీ అవలోకనము మార్పు చెందకుండ సహాయం చేయలేవు.

## దేవుడు – దేవుడు ఒక్కడే –
## స్తుతిపాత్రుడని గుర్తించు (4:8బి-11ఎ)

దృశ్యాన్ని మనం పరిశీలించిన మీదట, బహు గంభీరమైన ఆరాధనా కార్యక్రమాన్ని మనం తిరిగి ప్రారంభించుదాం. ఆ నాలుగు జీవులను వర్ణించిన తరువాత యోహాను యిలా అన్నాడు, “–భూత వర్తమాన భవిష్యత్కాలములలో ఉండు సర్వాధికారియు దేవుడునగు **ప్రభువు** పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, అని మానక రాత్రింబగళ్లు చెప్పుచుండును” (4:8).

దేవుని పరిశుద్ధతను బట్టి మొదటిగా ఆ జీవులు దేవుని స్తుతించాయి. “పరిశుద్ధుడు” అనే పదం ముమ్మారు ఉపయోగించడం, హెబ్రీలో సూపర్‌లేటివ్ డిగ్రీలో వ్యక్తపరచడమే

ఔతుంది: దేవుడు అత్యధికమైన పరిశుద్ధుడు; ఆయన *అత్యంత పరిశుద్ధుడు!* తరువాత వారు ఆయన శక్తిని గుర్తించారు. "ఆయన సర్వశక్తుడైన దేవుడును, ప్రభువునైయున్నాడు." డొమిషియన్ ఆ బిరుదును బలత్కారంగా తీసికొన్నాడు, కాని అది దేవునికి మాత్రమే చెందుతుంది. చివరిగా, దేవుని శాశ్వతత్వాన్ని వారు ఆలపించి:[48] "భూతవర్తమాన భవిష్యత్కాలములలో ఉండువాడని" పాడారు.[49] లోకం మారుతూ ఉంటుంది, దేవుడు నిరంతరం ఏకరీతిగా ఉంటాడు.

"ఆ సింహాసనమునందు ఆసీనుడైయుండి యుగయుగములు జీవించుచున్నవానికి మహిమయు ఘనతయు కృతజ్ఞతాస్తుతులు కలుగును గాకని ఆ జీవులు కీర్తించుచుండగా" (9 వ.), ఆ యిరువది నలుగురు పెద్దలు "సింహాసనమునందు ఆసీనుడైయుండువాని యెదుట" సాగిలపడి "ఆయనను ఆరాధింపసాగిరి" (10ఎ వ.). ఆరాధన సాంక్రామికం!

పెద్దలు "తమ కిరీటములను ఆ సింహాసనము ఎదుట వేసిరి" (10బి వ.), శ్రేష్ఠమైన ప్రతి ఈవి ఆయన యొద్దనుండి వస్తుందని గుర్తించారు (యాకోబు 1:17). (పేజీ చూడు 73.) ఆగిన చోటునుండి వారు తీసికొన్నారు: "... నీవే మహిమ ఘనత ప్రభావములు పొందనర్హుడవని చెప్పుచు ..." (11ఎ వ.). ఆది భాషలో " glory," " honor," and " power" (" the" ) అనే మాటల్లో ప్రతి ఒక్కటికి definite article ఉంది – ఈ స్తుతిని వ్యక్తపరచే మాటలకు దేవుడు మాత్రమే యోగ్యుడని గుప్తం చేయబడింది.

ఆశ్చర్యకరమైన ఈ జీవులు పరలోకమందు దేవుని ఆరాధించుటయు, భూమిమీద అనేకులు అలా చేయ నిరాకరించుటయు ఆశ్చర్యంగా ఉండలేదా? టెన్నిస్ ప్లేయర్‌నుండి టూత్ పేస్టువరకు మానవజాతి సమస్తాన్ని ఘనపరచుతూ, దేవుని స్తుతించడం నిరాకరిస్తుంటే హృదయం పరితాపకరంగా ఉండదా?

"ఆత్మతోను సత్యముతోను నీవు, నేను దేవుని ఆరాధిస్తున్నట్టయితే" (యోహాను 4:24బి), ఆరాధనలో స్తుతి ప్రధానమైనదైనందున, దేవుని స్తుతించడం మనం నేర్చుకోవాలి. "ఆరాధన" [worship] అనేది పాత ఆంగ్ల పదమునుండి వచ్చింది, దానికి అర్థం "విలువను ఆరోపించుట." దేవుని విలువను గుర్తించి ప్రకటించుట ఆరాధన యొక్క సారమైయుంటుంది. కీర్తన రచయిత ఈ శాసనాన్ని యిచ్చాడు:

> జనముల కుటుంబములారా, యెహోవాకు చెల్లించుడి
> మహిమ బలములు యెహోవాకు చెల్లించుడి.
> యెహోవా నామమునకు తగిన మహిమ ఆయనకు చెల్లించుడి
> నైవేద్యము తీసికొని ఆయన ఆవరణములలోనికి రండి.
> పరిశుద్ధాలంకారములు ధరించుకొని యెహోవాకు నమస్కారముచేయుడి
> సర్వభూజనులారా, ఆయన సన్నిధిని వణకుడి (కీర్తన. 96:7–9).

మనం ఈ విధంగా ఆయనను స్తుతించినప్పుడు, కనీసం నాలుగు దీవెనలు మనయొౌతాయి: దేవునియందు తిరిగి నూతనపరచబడిన భయభక్తి మనకు వస్తుంది, ఆయన ప్రసన్నత యొక్క గాఢమైన భావన, మనకు అవసరతను ఎరుగుట, తోటి ఆరాధకులతో సన్నిహితమైన బాంధవ్యం.

## భూమిమీద మన ఉనికికి ఉద్దేశం దేవుని చిత్తాన్ని జరిగించడం - మన యిష్టం కాదు (4:11)

పరిశుద్ధుడు, సర్వశక్తుడు, నిత్యుడు అని ఆ నాలుగు జీవులు దేవుని స్తుతించారు. తరువాత, ఆ ఇరువది నలుగురు పెద్దలు ఆయనను సృష్టికర్తయని స్తుతించారు: "**ప్రభువా,** మా దేవా, నీవు సమస్తమును సృష్టించితివి; నీ చిత్తమునుబట్టి అవి యుండెను; దానిని బట్టియే సృష్టింపబడెను గనుక నీవే మహిమ ఘనత ప్రభావములు పొంద నర్హుడవని చెప్పుచు ..." (11 వ.).

బైబిలు మొదట్లో "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" అని మనం చదువుతాం (ఆది. 1:1). బైబిలు మధ్య *భాగంలో*, "యెహోవా ఆజ్ఞ ఇయ్యగా అవి పుట్టెను" అని మనం చదువుతాం (కీర్తన. 148:5బి). బైబిలు చివరి *భాగంలో*, "సర్వమును ఆయనయందు సృజింపబడెను, సర్వమును ఆయనద్వారాను ఆయనను బట్టియు సృజింపబడెను" అని బైబిలు స్థిరపరచింది (కొలస్సీ. 1:16; అపో. 17:24; హెబ్రీ. 11:3). "నరుడు అనేక శక్తులను అభ్యసించాడు, కాని సృష్టింపగల శక్తి వానికి లేదు. అతడు మార్పు చేసి తిరిగి అమర్చగలడు; అంతకు ముందున్న పదార్థాలలోనుండి వస్తువులను తయారుచేయగలడు; దేవుడు మాత్రమే శూన్యంలోనుండి సృష్టి చేయగలడు." [50]

11వ వచనం చేసినప్పుడు, మూడు మహా గొప్ప ప్రశ్నలు ఆలోచనలోనికి వచ్చాయి: "నేను ఎక్కడనుండి వచ్చాను?"; "నేను యిక్కడ ఎందుకున్నాను?"; "నేను ఎక్కడికి వెళ్లబోతున్నాను?" మన లేఖన భాగంలో నేరుగా రెండింటికి జవాబులున్నాయి. మూడవ జవాబు గుప్తమైయుంది.

*"నేను ఎక్కడనుండి వచ్చాను?"* నేను దేవుని యొద్దనుండి వచ్చాను: "నీవు సమస్తమును సృష్టించితివి" నేను గ్రుడ్డి ఆకస్మిక సంభవంవలన నిర్మింపబడినవాడను కాను సరిగదా, పరిణామమనే ఊహ యొక్క ఫలితాన్ని కాదు. కాని నేను దేవుని ప్రత్యేకమైన సృష్టియైయున్నాను. నేను ఆయన స్వరూపంలో చేయబడ్డాను – నీవును ఆలాగుననే చేయబడ్డావు. "ఆయన అందరికి జీవమును ఊపిరిని సమస్తమును దయచేయువాడు" (అపో. 17:25సి).

*"నేను ఎందుకు యిక్కడ ఉన్నాను?"* నేను దేవుని చిత్తమును బట్టి యిక్కడ ఉన్నందున ("నీ చిత్తమును బట్టియే అవి ఉండెను"), నా జీవిత ఉద్దేశం – ఆయన చిత్తాన్ని నెరవేర్చడం. నేను ఈ భూమిమీద పెట్టబడింది సౌఖ్యమైన జీవితాన్ని వెంటాడి, కేళి విలాసంతో నా జీవితాన్ని నింపుకోడానికో, లేక విజయాన్ని లోకం నిర్వచించినట్టు విజయవంతంగా బ్రదకడానికో కాదు. KJV ప్రయోగాన్ని ఉపయోగించితే నీవు, నేను ఆయన "pleasure" (అభీష్టం కొరకు) (11 వ.) యిక్కడ ఉన్నాం.

*"నేను ఎక్కడికి వెళ్లబోతున్నాను?"* ఒక దినాన నన్ను నిర్మించిన దేవుని నేను ఎదుర్కోబోతాను. ఈ జీవితంలో నా ఉద్దేశాలను ఎలా తీర్చుకున్నానో నేను లెక్క చెప్పవలసి యుంటుంది (20:11–15 చూడు). "గనుక మనలో ప్రతివాడును తన్ను గురించి దేవునికి లెక్క యొప్పగింపవలెను" (రోమా 14:12); "పైగా, మనము నమ్మదగిన

వారమైనట్టుండాలి” (1 కొరింథీ. 4:2). నీవును, నేనును యింతకు మించి భక్తి పూర్వకమైన భయముగల సత్యాన్ని ఎన్నడును తీవ్రముగానెంచము.

## ముగింపు

Burton Coffman యిలా అన్నాడు, “విశ్వాసాన్ని గూర్చి ఎవరైనా ఎరుగగల అతి ముఖ్యమైన విషయమేమంటే దానికి కంట్రోల్ సెంటర్ ఉంది.”[51] భూమిమీద ఎంత తికమక ఉన్నా, పరలోకంలో క్రమముంది. మనచుట్టు సంగతులు ఎంతగా మారినా, దేవుడు ఏకరీతిగా ఉంటాడు. మనం ఎంత ఒంటరితనంగా ఫీలైనా, దేవుడు మనలను విడిచిపెట్టడు. ప్రకటన 4లోని సందేశమేమంటే దేవుడు తన సింహాసనాన్ని వీడలేదు.

దేవుని సింహాసనము గదిలోనికి మనం చూచినప్పుడు, దిగ్భ్రమ కలిగించే సమస్త జీవిత సమస్యలకు జవాబులు యివ్వబడ్డాయా? లేదు, కాని అత్యంత ముఖ్యమైన జవాబు మనకు యివ్వబడింది: ఏమి జరుగుతుందో ఎందుకు జరుగుతుందో మనం గ్రహించినా గ్రహించకపోయినా, సమస్తం యింకను దేవుని స్వాధీనంలో ఉంది, ప్రతిదీ మంచిగానే జరుగుతాయి. అది మనకు ఆయన యిచ్చే అభయం.

గొఱ్ఱెపిల్లను, ఘనుడైన దేవుని పరిచయం చేస్తూ జీవితం యొక్క సంపూర్ణ ఉద్దేశాన్ని గూర్చిన గ్రహింపును 5వ అధ్యాయం పెంచుతుంది. మన స్టడీని కొనసాగిస్తుండగా, హింసింపబడుతున్న క్రైస్తవుల జీవితాల్లో దేవుడు ఎలా పని చేశాడో ఆ అంతర్ దృష్టి మనకు యివ్వబడింది.

ఏదియెలాగున్నా, ప్రస్తుతానికి, ఈ పాఠంలో నేర్చుకున్న మేరకు బలపరచబడదాం. “శుద్ధి, శుద్ధి, శుద్ధి” అనే పాటలో Reginald Heber ఈ దర్శనం యొక్క సారాన్ని పట్టాడు:


> శుద్ధి, శుద్ధి, శుద్ధి! సర్వశక్తిగల ప్రభువా దేవా!
> ప్రాతఃకాల స్తుతి నీకే చెల్లింతును;
> శుద్ధి, శుద్ధి, శుద్ధి! కృపగల బలిష్టుడా!
> అన్నిటిపైనున్న దేవా, నిత్య పవిత్రుడా.
> శుద్ధి, శుద్ధి, శుద్ధి! శుద్ధులెల్ల నిన్ స్తుతింతురు,
> స్ఫటిక సాంద్రం చుట్టు తమ సువర్ణ మకుటముల్ పడవేసి;
> కెరూబులు సెరాఫుల్ నీయెదుట సాగిలపడి,
> భూతవర్తమాన భవిష్యత్కాలములో ఉందు నీకు.[52]

దేవుని మహిమను వీక్షించినదానికంటె మానవ దృక్పథాన్ని మార్చగలిగింది మరేదియు లేదు. స్తెఫను రాళ్లతో కొట్టబడుతుండగా, “ఆకాశమువైపు తేరిచూచి, దేవుని మహిమను … చూచాడు” (అపొ. 7:55బి). తన పెదవుల మీద ప్రార్థనతో చనిపోయే శక్తిని ఆ దర్శనం అతనికిచ్చింది (అపొ. 7:60). నీవు, నేను నిరాశపడి, మన బలము క్షీణగతికి చేరుకున్నప్పుడు, తెరువబడిన ద్వారం గుండా “అత్యున్నతమైన సింహాసనము నందు ఘనుడై హెచ్చింపబడిన” మహోన్నతుని వీక్షించుదాం (యెషయా 6:1). మనం సంగతులను చూచే వైఖరిని అది మార్చివేస్తుంది![53]

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

"మన జీవితాలను కేంద్రంగా ఉంచుకొను" అనే వేరొక పేరు ఈ పాఠానికి పెట్టుకోవచ్చు.

Brian Wattsచే యివ్వబడిన ఉదాహరణ ఈ పాఠంలో చేర్చబడింది. నీవు ఈ దర్శనాన్ని గీయ్యాలనుకుంటే Brian వేసిన పటాన్ని పెద్దదిగా చేసికోవచ్చు. ప్రాథమిక వివరాలు యివ్వబడిన ఈ విధానాన్ని నీవు అనుసరించవచ్చు:




1 – ఆకుపచ్చ
2 – ఎరుపు
3 – స్పష్టమైన

యోహాను తన కన్నులను ఈ లోకంనుండి పరలోకానికి మార్చడాన్ని గూర్చి నేను ఆలోచిస్తుండగా ఒక ఉదాహరణ నాకు తట్టింది: పాడైన పెట్టి పోస్టు ద్వారా వచ్చిందనుకో. కాగితం చినిగి మురికైయ్యింది. వచ్చిన పార్శిల్లో ఏమీ లేనట్టుంది – పడవేయడానికి తప్ప మరి దేనికి పనికిరానట్టుంది. కాని దాన్ని తెరిచినప్పుడు, ధననిధి బయటపడింది! అలాగే, మన కన్నులు లోకంమీద ఉన్నంతసేపు, పాడైపోయిన జీవితపు కవర్ మాత్రమే చూడగలుగుతాం. మన కన్నులు పరలోకంవైపు తిప్పినప్పుడు, ఈ జీవితమంటే ఏమిటి పరలోకంలో మనకొరకు ఉంచబడిందేమి అనే సంగతులు బయలుపరచబడతాయి.

4వ అధ్యాయాన్ని సంధించే మరియొక విధానం సింహాసనముపై కేంద్రీకరించడం. "దేవుని సింహాసనపు గది" అని ఈ పాఠమును పిలువవచ్చు. మెయిన్ పాయింట్స్‌లో "సింహాసనం" అనే పదం ఉపయోగించవచ్చు: (1) సింహాసనముపై: వైభవం (1–3 వచనాలు); (2) సింహాసనం చుట్టు: కరుణాసంపన్నత[54] (4, 10 వచనాలు); (3) సింహాసనమునుండి: ప్రభుత్వం (5ఎ వ.); (4) సింహాసనం ఎదుట: నడిపింపు[55] (5బి, 6ఎ వచనాలు); (5) సింహాసనానికి మధ్య: గొప్పతనం (6బి–8ఎ వచనాలు); (6) సింహాసనానికి: కృతజ్ఞత (8బి–11). Merrill C. Tenney ఈ అధ్యాయాన్ని "శాశ్వత సింహాసనం" అని పిలిచి, మూడు మెయిన్ పాయింట్స్ చెప్పాడు: (1) సింహాసనమునందు ఆసీనుడైనవాడు, (2) సింహాసనము యొక్క స్థానం, (3)

సింహాసనం యొక్క ఆరాధన.[56]

ఈ అధ్యాయాన్ని నీవు సంధించే విధానమేదైనా, దేవుని స్తుతించే అవకాశంగా ఈలాటి పాఠాలను ఉపయోగించాలి. ప్రకటన గొప్ప గీతముతో నిండియుంది. వీటిలో అనేకములు మన కీర్తన పుస్తకాల్లో ప్రతిఫలించాయి. నీవు చదివే లేఖనానికి సంబంధించిన పాట అప్పుడప్పుడు పాడడానికి చోటు లేకుండా పోలేదు.

4, 5 అధ్యాయాలు రెండు పాయింట్లు గల ఒక పాఠంగా చదువవచ్చు: 4వ అధ్యాయం పాత సృష్టిని కేంద్రంగా చేసికొంది, 5వ అధ్యాయమేమో నూతన సృష్టిని కేంద్రంగా ఉంచుకుంది. 4వ అధ్యాయం దేవునిచే సృజింపబడిన పాత సృష్టిని సెలెబ్రేట్ చేస్తుంది, 5వ అధ్యాయం ఆత్మ సంబంధమైన జీవితాన్ని సెలెబ్రేట్ చేస్తుంది. ఈ రెండు అధ్యాయాలను నొక్కి చెప్పడానికి చిత్రింపబడిన కొన్ని మార్గాలున్నాయి: (1) దేవుని గంభీరత్వం, (2) విమోచన యొక్క గంభీరత్వం; (1) ఏలుతున్న ప్రభువు (2) విమోచించు గొఱ్ఱెపిల్ల. యోహాను 14:1లోని మాటలు ఈ రెండు అధ్యాయాలకు ఒక విధమైన అవుట్‌లైన్ అని Jim McGuiggan అన్నాడు. "మీ హృదయమును కలవరపడనియ్యకుడి [రెండు అధ్యాయాల చర్చనీయాంశం], దేవునియందు విశ్వాసముంచుచున్నారు [4వ అధ్యాయం] నాయందును విశ్వాసముంచుడి [5వ అధ్యాయం]."[57] మహిమపరచబడిన యేసు మీద పాఠానికి ఆధారంగా 4, 5 అధ్యాయాలను Jim Bill McInteer ఉపయోగించాడు.[58]

---

సూచనలు

[1]ఈ గ్రంథంలో క్రొత్త దర్శనాలను పరిచయం చేయడానికి తరచుగా ఈ ఫార్ములా ఉపయోగించబడింది (7:1, 9; 15:5; 18:1; 19:1 చూడు). [2]ఆకాశంలో ఏడేండ్లు మహదానందమును, భూమిమీద ఏడేండ్లు శ్రమ కాలాన్ని గూర్చి 4, 5 అధ్యాయాలు చెప్పుతున్నట్టు వెయ్యేండ్ల పరిపాలనావాదుల్లో అనేకులంటారు. ఈ సందర్భంలో, ఏడు సంఘాలు – సంఘం యొక్క ఏడు కాలాలను సూచిస్తున్నట్టును, లవొదికయ సంఘము సంఘ చివరి యుగాన్ని సూచిస్తున్నట్టును కొందరు వెయ్యేండ్ల పరిపాలనా వాదులు అంటారు. "ఈ సంగతులు జరిగిన తరువాత" అంటే, "సంఘం యొక్క ఏడు కాలాలు ముగిసిన" తరువాత అని వారంటారు. ఏడు సంఘాలు ఏడు సంఘ యుగాలను సూచించదని ముందుగానే చూచాం. "ఈ సంగతులు జరిగిన తరువాత" అంటే ఊహించిన "ఏడు యుగాలు" జరిగిన తరువాత అని అర్థం కాదని నేను యిప్పుడు నొక్కి చెప్పగోరుతున్నాను. [3]ఇది యేసు యొక్క స్వరమైయుండవచ్చు. ఈ స్వరమును గూర్చి ప్రకటన 1లో కన్పించే "మనుష్య కుమారుని పోలిన ఒకడు" అనే పాఠం మీద నోట్సు చూడు. [4]Leon Morris, *Revelation*, rev. ed., The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 85. [5]1:10పై నోట్సుపై "ఆత్మవశుడై" అనే అర్థాన్ని చూడు. ప్రకటన సందర్భంలో యోహాను ఆత్మవశంనుండి బయటికి వస్తూ, పోతూ ఉన్నట్టు తీర్మానించకూడదు (17:3; 21:10 చూడు) అప్పుడప్పుడు విషయాన్ని నొక్కి చెప్పడానికి డ్రమాటిక్ డివైస్‌గా ఉపయోగింపబడింది. ప్రకటన అంతటిలో యోహాను ఆత్మచే నడిపింపబడ్డాడు. (లేక అతని ఆత్మ ప్రభువు యొక్క స్వాధీనంలో ఉంది). [6]దేహంతో ఆరోహణమయ్యాడా? లేక కేవలం "ఆత్మతోనే వెళ్లాడా?" కేవలం అతని ఆత్మ మాత్రమే ఎక్కిపోయి ఉండాలి – నిశ్చయంగా మనం తెలిసికోలేం. [7]"సింహాసనము" అనేది *thronos* అనే గ్రీకు పదంనుండి వచ్చింది. కేంద్రమైయున్న సింహాసనం ఒక్కటే. కొన్ని సార్లు దీన్ని దేవుని సింహాసనమంటారు (మత్తయి 5:34) కొన్నిసార్లు క్రీస్తు సింహాసనమంటారు (మత్తయి 25:31). 22:1, 3లో "దేవుని యొక్కయు గొఱ్ఱెపిల్ల యొక్కయు సింహాసనము" అని ఉంది. [8]యెహెజ్కేలు 1:28 చూడు. "ఇంద్రధనుస్సు" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం "వృత్తము" లేక "విల్లు" అని అర్థం కావచ్చు. కొన్ని తర్జుమాలలో "halo" అనే పదం ఉపయోగింపబడింది. ఏదియెలాగున్నా, అనేక తర్జుమాలలో "ఇంద్రధనుస్సు" అని తర్జుమా చేయబడింది. ప్రకటన 10:1లో కూడా ఇంద్రధనుస్సు సింబల్ వాడబడింది. [9]"వృద్ధులు" అనే అర్థమిచ్చే గ్రీకు

పదంనుండి “పెద్దలు” అనే మాట తర్జుమా చేయబడింది. ఈ సందర్భంలో సంఘపు పెద్దలను అది సూచించదు. కాని కేవలం వృద్ధులు (అంటే అనుభవం గలవారనే అర్థంతో) ఉపయోగింపబడింది. ఈ పెద్దలైన పితామహులు దేవుని సముఖంలో సాగిలపడడం దృశ్యానికి మరింత ప్రభావమును చేర్చింది. [10]“కిరీటములు”లనేది *stephanos* అనే గ్రీకు పదంనుండి తర్జుమా చేయబడింది. 2:10లో ఈ పదం ఉపయోగింపబడింది.

[11]“ధ్వనులు” *phone* యొక్క బహువచనంనుండి వచ్చింది, “స్వరము” అనేదానికి యిదే పదం గనుక KJVలో “voices” అని ఉంది. ఈ పదానికి సాధారణమైన భావం “ధ్వనులు,” “శబ్దాలు” అనేవి కావచ్చు. The NIV, NRSVలో “rumblings” అని ఉంది. సీనాయికి సమాంతరం ఉద్దేశింపబడితే, బూరధ్వనిలా మ్రోగేదే (నిర్గమ. 19:16 చూడు). [12]“దీపములు” అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం యోహాను 18:3లో “దివిటీలు” NASB ప్రకటన 8:10లో “దివిటీ” అనే ఏక వచన రూపంలో తర్జుమా. ప్రకటన 4:5లో “దీపములు” అనడానికి బదులు [torches] “దివిటీలు” అని అన్నారు. [13]ఆది భాషలో “సింహాసనమునకు మధ్య” అని ఉంది. ఈ పదజాలం యేసు మరొక చోట వాడారు (5:6; 7:17). సింహాసనంతో అసమమైన సంబంధాన్ని అది చూపుతుంది. [14]KJVలో “సీట్లు” అని ఉంది, కాని గ్రీకులో *thronous* “సింహాసనమనేదానికి” బహువచనం ఉంది. [15]“ఇదిగో” అనే పదం ఉత్సాహాన్ని సూచిస్తుంది. కొన్ని తర్జుమాలలో ఈ వచనాల తరువాత ఆశ్చర్యార్థం ఉపయోగించబడింది. [16]తరువాత అధ్యాయంలో దేవునికి “చెయ్యి” ఉన్నట్టు చెప్పబడింది (5:1). దేవుని యొద్ద గ్రంథమున్నట్టును, ఆయన యొద్దనుండి దానిని గొఱ్ఱెపిల్ల తీసికొన్నట్టును నొక్కి చెప్పడానికి ఈ సింబాలిజం అవసరమయ్యింది. [17]ప్రాచీన రచయితలు ఆభరణముల విషయములో దృఢముకాని పదములను వాడారు, గనుక మనం వాటిని నేడేమంటామనే విషయంలో మొండి వైఖరిని అనుభవించ కూడదు. [18]ఎక్కువ మంది jasper stoneతో పరిచయం లేనివారు గనుక నా శ్రోతలకు తెలిసిన దాన్ని రత్నంతో పోల్చాను (LB ని చూడు) ఎక్కువ రత్నాలు తేటగా ఉంటాయి గనుక. jasper అను డైమండ్ విలువలో పోల్చబడనివి అయినను, దృశ్యానికి ఆ రెండు పోలికగా ఉంటాయి. నీ శ్రోతలకు తెలిసిన రత్నాన్ని ఉపయోగించు. [19]RSV, NIV మరియు NCVలను చూడు. యోహాను దినాలలో ఆభరణంలో ఉపయోగించే ముఖ్యమైన రాయి. (chalcedony మీద ప్రకటన 21:19 చూడు.) [20]LB చూడు. అప్పుడు KJVలో నిర్గమ. 28:17తో NASB అదే వచనంతో పోల్చి చూడు.

[21]Bruce M. Metzger, *Breaking the Code: Understanding the Book of Revelation* (Nashville: Abingdon Press, 1993), 48. [22]పచ్చ restful color అని రంగుల ప్రభావం తెలిసినవారన్నారు. హాస్పిటల్ గోడలు అలాటి సంస్థలు కొన్నిసార్లు light green (లేత పచ్చ) రంగు వేస్తారు. [23]నోవహు, జలప్రళయం, ఇంద్రధనుస్సు కథను నీవు క్లుప్తంగా చెప్పవచ్చు. … ప్రకటనలో ఈ గురుతు ఉపయోగింపబడిన “మలుపును” ఎరిగియుండు: ఇంద్రధనుస్సు పలు రంగులు కలిగి ఉండడానికి బదులు అది emerald రంగులో ఉంటుంది. [24]“నాథా ఎందాక?” అనే పాఠం, ప్రకటన 1లోని 1:4 మీద నోట్సు చూడు. “సింహాసనం ఎదుట” అనే ప్రయోగం దైవికమైన తీర్మానాలను జరిగించడానికి సిద్ధపాటును సూచిస్తుంది. [25]ఈ వ్యాఖ్యానానికి నాకు మూడు కారణాలున్నాయి: (1) “ఏడాత్మలు” వాస్తవానికి ఒక్క (పరిశుద్ధ) ఆత్మయే, గుడారంలోని దీపస్తంభము – ఏడు దీపాలు కలిగియున్నా ఒకే దీపస్తంభమనే వస్తువు. (2) ప్రకటనలోని ఎక్కువ సింబాలిజం గుడారములోనుండి తీయబడింది, మరియు బంగారు దీపస్తంభమునకు దాన్ని సూచించడంతో అది పొసగుతుంది. (3) ఏడు దీపాలు (ఆత్మ) ఏడు వేరైన దీపస్తంభాలు (ఏడు సంఘాలు) 1వ అధ్యాయంలో మధ్య వ్యత్యాసముంది. దీపస్తంభము (the golden candlestick; KJV) యొక్క స్థానము, ప్రకటన 1లో ప్రత్యక్షగుడారం యొక్క పటంలో చూపబడింది. [26]ప్రకటన గ్రంథమంతటిలో, ప్రత్యక్షత ఆత్మచేత యివ్వబడిన సంగతి నొక్కి చెప్పబడింది. (ఉదాహరణకు, 1:10; 2:7; 4:2; 14:13లను చూడు.) [27]5:10లో “మా దేవునికి మమ్మును ఒక రాజ్యముగాను యాజకులుగాను చేసితివి; గనుక మేము భూలోకమందు ఏలుదుము” అని పెద్దలు చెప్పినట్లు అనేక ప్రాచీన ప్రతులలో ఉంది (the KJV చూడు). పెద్దలు క్రైస్తవులకు ప్రతినిధులుగా ఉన్నారనే వ్యాఖ్యానానికి యిది తగినట్టుంది. పెద్దలు క్రైస్తవులకు ప్రతినిధులుగా ఉన్నారనడానికి ప్రాథమిక అభ్యంతరం, వారు రక్షింపబడినవారినుండి వేరైయున్నట్టుగా కన్పిస్తారు 7:13, 14 మరియు 14:3ల్లో. “తుఫానుకు పైగా లేచుట” అనే పాఠంలో 7:13, 14పైన నోట్సు చూడు. “ప్రభువా, మా కన్నులు తెరవండి!” అనే రాబోవు రచనలో 14:3పై నోట్సు చూడు. పొందిక అనేది యోహాను యొక్క ప్రాథమిక ఉద్దేశం కాదు. [28]ప్రకటన 1లో సంఖ్యల సింబాలిజంపై చర్చను చూడు. “12” తరచుగా *మత సంబంధమైన* సంపూర్ణతకు గురుతుగా ఉపయోగింపబడింది. [29]“24” సంఖ్యను గూర్చి యితర సలహాలు కూడ యివ్వబడ్డాయి. ఉదాహరణకు, ప్రతి యుగంలోనుండి విమోచింపబడినవారిని ఈ పెద్దలు సూచిస్తారని ఎక్కువమంది నమ్ముతారు. పండ్రెండు గోత్రాలు (21:12), పన్నిద్దరు అపొస్తలులు (21:14) అనేవారిని ప్రకటన ప్రస్తావిస్తుందని వారు చూపుతారు. పన్నెండు గోత్రాలు (పాత నిబంధనలోని

దేవుని ప్రజలను) పన్నిద్దరు అపొస్తలులు (క్రొత్త నిబంధనలోని దేవుని ప్రజలను) కలిస్తే 24 ఔతారు. విమోచింపబడినవారు "మోషే కీర్తనయు ... , గొఱ్ఱెపిల్ల కీర్తనయు పాడినట్టు" వారు చూపుతారు. 15:3లో యాజక గోత్రమైన లేవీకి పనులను బట్టి 24 భాగాలున్నాయి (1 దినవృ. 24:18; 28:21; 2 దినవృ. 8:14; 31:2, 17; 35:10; లూకా 1:5, 8, 9). ప్రకటన 4లో ఇరువది నలుగురు పెద్దలు దేవుని ఆరాధిస్తున్నందున, వారు యాజకులు అనడానికి ఆ సంఖ్య నొక్కి చెప్పబడియుండవచ్చు. ఈ వ్యాఖ్యానానికి సంబంధించి, నొక్కి చెప్పవలసిందేమంటే 24 సంఖ్యను బట్టి పెద్దల యాజకత్వం గుప్తం చేయబడినా, పరలోకంలో సూపర్ సెయింట్స్ మనకొరకు విజ్ఞాపన చేస్తున్నారని దాని అర్థం కాదు. క్రైస్తవులందరు యాజకులేయని క్రొత్త నిబంధన బోధిస్తుంది (1 పేతురు 2:5), మనకు ఒకే పరలోకపు మధ్యవర్తి ఉన్నారు (1 తిమోతి 2:5, 6). [30]వారి కిరీటములు సింహాసనము ఎదుట పడవేసింది అభినందించడానికి కాదు (ఆత్మ సంబంధమైన విజయం), కాని దేవుడే ఆ విజయాన్ని సాధ్యం చేశాడని గుర్తించియే అలా చేశారు. ఆ దినాల్లో, ఒక రాజు జయింపబడినప్పుడు, జయించిన రాజు ఎదుట తన కిరీటాన్ని పెట్టవలసిందిగా బలవంతపెట్టబడతాడు. ఓడిపోయిన రాజులు బలవంతంగా చేయించబడే పనిని, విజయశీలురైన పెద్దలు యిష్టపూర్వకంగా చేశారు.

[31]KJVలో "beasts" అని ఉంది. "beasts" అనేదానికి వాడే పదం ఆది భాషలో యిక్కడ వాడలేదు (యేసు యొక్క శత్రువులను సూచించడానికి అది ఉపయోగింపబడింది 13:1, 11ల్లో) అయితే యిక్కడ "జీవులు" "living [things or ones]." [32]పాత నిబంధన రిఫరెన్సుల మీద యిది "మలుపు." [33]ప్రకటన 4లో ఒక్క జీవిని మాత్రమే "ముఖము" అని సూచించింది (మనిషి ముఖము వంటి ముఖము), మిగిలిన మూడింటిలో ప్రతిదీ దానిని పోలిన ముఖము కలిగియున్నట్టు గుప్తమైయుంది. ఆ ముఖాలు తప్ప ఆ జీవులు ఆకారం విషయం మనకు నిశ్చయంగా తెలియదు. యెహెజ్కేలులోని జీవులు అన్నీ ఒకరకంగా ఉన్నాయి (యెహెజ్కేలు 10:10) వాటి ముఖాలు తప్ప యోహాను చూచిన జీవుల విషయంలో నిజమైయుండవచ్చు, కాకపోవచ్చు. [34]RSV, NIVల్లో "ఎద్దు" అని ఉంది. [35]యెషయా 6:2 ఆరు రెక్కల ఉద్దేశం చెప్పబడింది. ఆరు రెక్కలు మూడేసి జతలుగా ఉన్నట్టు గమనించు. (ప్రకటన 1లో 6 అనే అంకె మీద చర్చను చూడు). [36]నాలుగు జీవులను సువార్త లేఖకుల నలుగురుని సూచించినట్టు "allegorizing" వ్యాఖ్యాన పద్ధతి అంది. మత్తయి సింహమని, మార్కు ఎద్దు లేక దూడ అని, లూకా మనిషియని, యోహాను పక్షిరాజు అని అన్నారు. లేఖనంలో ఈలాటి వ్యాఖ్యానం సూచించలేదు. [37]"సెరూపులు" అనే హెబ్రీ పదానికి "మెరయువారు" (లేక "మండుచుండువారు") అని అర్థం. "im" అనే "seraphim"లోను, "cherubim"లోను బహువచనాన్ని సూచిస్తుంది. [38]కెరూబులు అనేవారు బైబిల్లో యితర చోట్ల ప్రస్తావించబడ్డారు (ఆది. 3:25; నిర్గమ. 25:18–20, 22). [39]"ప్రధాన దూత" (అక్షరార్థంగా, "పైగానున్న దూత"; 1 థెస్స. 4:16) అంటే కొందరు దూతలు యితరులకు పైగా ఉన్నారని తెలుస్తుంది. మిఖాయేలు ప్రధాన దూతగా చెప్పబడ్డాడు (యూదా 9). దూతల క్రమాన్ని గూర్చి మనకు కొంత చేర్చబడిన సమాచారముంది. [40]"4" కాస్మిక్ నంబర్, అది సృష్టి అంకె. మనలను చేసిన "హస్తము దేవునిదని సృష్టి అంతా ప్రకటిస్తుంది" (కీర్తన. 19:1; 150:6 చూడు).

[41]ఆ దినాల్లో గాజు ఎక్కువగా నల్లగాను, కాంతి కిరణములు దూర శక్యము కానట్టు ఉంటుంది. "స్ఫటికమువంటి" గాజు ఆ దినాల్లో అరుదు, బహు విలువైనది. యోబు 28:17 తేటైన ("స్ఫటికము వంటి"; KJV) గాజు బంగారువలె విలువైనది. [42]ప్రకటనలో ఎక్కువ సార్లు, "సముద్రము" యొక్క సింబాలిజం నీళ్లచే నింపబడిన భూ భాగం (5:13; 7:1). అప్పుడప్పుడు, కలవారముగానుండు మానవ జాతిని అది సూచింపవచ్చు (17:1, 15). సముద్రముపైనున్న రిఫరెన్సులన్నీ పొందిక చేయాలని సూచిస్తారు. కాని అది మూడు కారణాలను బట్టి అనవసరం: (1) 4వ అధ్యాయంలో, యోహాను నిజమైన సముద్రాన్ని చూడడం లేదు. సముద్రాన్ని గుర్తు చేసే ఏదో యొకటి కన్పించింది: ("సముద్రమును పోలిన"). (2) గ్రంథంలో పొందికకు అధిక ప్రాధాన్యత లేదు. (3) యోహానుచే వర్ణింపబడిన పరలోక సంబంధమైన "సముద్రము" తప్పక వేశ్య కూర్చుండిన "సముద్రము" కాదు; ఈ రెండును తారతమ్యం తెలపడానికి ఉద్దేశింపబడి యుండవచ్చు (ప్రకటనలో అనేక తారతమ్యాలున్నాయి). [43]21:1లో విమోచింపబడినవారు పరలోకంలో దేవుని సన్నిధిలో ఉన్నారు. "సముద్రము యికను లేదు." (4:6లోని సముద్రానికి యితర వ్యాఖ్యానాలు చెప్పబడ్డాయి. సొలొమోను దేవాలయంలో ఉంచబడిన గంగాళము "సముద్రమని" పిలవడం జరిగింది [1 రాజులు 7:23] కొందరు సముద్రం దాన్ని సూచిస్తుందన్నారు.) [44]అధ్యాయం 4లో ఆది భాషలో ఆ పదం 14 సార్లు కన్పిస్తుంది. ప్రకటన గ్రంథంలో ఆ పదం 40 కంటె ఎక్కువ సార్లు కన్పిస్తుంది. [45]J. W. Roberts, *The Revelation to John (The Apocalypse)*, The Living Word Commentary Series (Austin, Tex.: Sweet Publishing Co., 1974), 57. [46]Shakespeare *Macbeth* 5.1.17. [47]O. W. Holmes, "Lord of All Being, Throned Afar," *Songs of the Church*, ed. Alton H. Howard

(West Monroe, La.: Howard Publishing Co., 1977). [48]ఆ నాలుగు జీవులు దూతల క్రమమైయున్నట్టయితే, వారికి సంబంధించి “పాడిరి”; నా పద ప్రయోగాన్ని కొందరు సవాలు చేశారు; అయితే ఆ నాలుగు జీవులు చేసింది అదేనని నేను నమ్ముతాను. [49]“నాథా ఎందాక?” అని ప్రకటన, పుస్తకం 1లో కన్పించే పాఠంలో 1:4, 1:8పైనున్న నోట్సు చూడు. [50]William Barclay, *The Revelation of John*, vol. 1, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1976), 164.

[51]Burton Coffman, *Commentary on Revelation* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1979), 100. [52]Reginald Heber, “Holy, Holy, Holy,” *Songs of the Church*, ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1977). [53]ఈ పాఠాన్ని ప్రసంగంగా ఉపయోగించినట్టయితే, క్రైస్తవేతరులనేమి, త్రోవ తప్పిన క్రైస్తవులనేమి సింహాసనము ఎదుట సాగిలపడేలా ప్రోత్సహించు. (అంటే, దేవునికి లోబడమని చెప్పు) ఆయన చిత్తానికి లోబడమను (మార్కు 16:16; యాకోబు 5:16). [54]తమ స్థితి దేవుని కృపా కార్యము యొక్క ఫలితమని ఆ పెద్దలు గ్రహించారు. [55]ఇక్కడ నొక్కి పలికేది పరిశుద్ధాత్మమీద, ఆయన వాక్యం ద్వారా నడిపిస్తాడు. [56]Merrill C. Tenney, *Proclaiming the New Testament: The Book of Revelation* (Grand Rapids, Mich.: Baker Book House, 1963), 22-24. [57]Jim McGuiggan, *The Book of Revelation*, Looking Into the Bible Series (Lubbock, Tex.: International Biblical Resources, 1976), 78. [58]Jim Bill McInteer, “The Vision Into Heaven,” *Great Preachers of Today ... Sermons of Jim Bill McInteer*, ed. J. D. Thomas (Abilene, Tex.: Biblical Research Press, 1966), 169-74.


---

## రివ్యూ మరియు చర్చకొరకైన ప్రశ్నలు

1. తరచుగా మన కన్నులు లోకంచేత నింపబడతాయా? మన దృక్పథాన్ని మార్చుకొనడానికి యోహానువలె కొన్నిసార్లు మనం “పైకి తేరిచూడ”వలసి యుంటుందా?
2. 4వ అధ్యాయంలోని దర్శనాన్ని నీవు చదువునప్పుడు, నీమీద అది ఎట్టి యింప్రెషన్ను కలిగిస్తుంది? ఏ మాటలు నీ మనస్సుకు వస్తాయి?
3. సూర్యకాంతము, పద్మరాగము, మరకతము అనే రత్నాలతో నీకు పరిచయం లేకపోతే అలాటి యింప్రెషన్ను కలిగించే కొన్ని రత్నాలను పేర్కొనుము.
4. ఇంద్రధనుస్సు అనే సింబల్ ఏ పాఠాలను నేర్పిస్తుందనుకొంటావు?
5. ఉరుములు, మెరుపులు ప్రస్తావించడంలో ఏ పాఠాలు నేర్పింపనుద్దేశింప బడ్డాయి?
6. ఇరవైనలుగురు పెద్దలు ఎవరిని సూచిస్తున్నాయని తలంచుతావు?
7. నీ అభిప్రాయంలో ఆ నాలుగు జీవులవలన ఏమి రిప్రెషెంట్ చేయబడింది?
8. “పరిశుద్ధుడు” అని ముమ్మారు పలికితే దానిలోని ప్రాముఖ్యత ఏమి?
9. “ఆరాధన” అనే పదానికి అర్థమేమి?
10. మనం దేవునిచే సృజింపబడినవారమని గ్రహించడం ప్రాముఖ్యమా? ఎందుకు?
11. ఈ పాఠాన్ని బట్టి, ఒక మనుష్యుడు అడుగుకొనదగిన మూడు అతి ముఖ్యమైన ప్రశ్నలేవి? బైబిలు ఈ ప్రశ్నలకు ఎలా బదులిస్తుంది?
12. నీ జీవితంలో బహు నిరాశతో, నిస్పృహతో కూడిన అనుభవాన్ని యోచించు. 4వ అధ్యాయంలోని దర్శనం ఆ అనుభవానికి ఎలా సంబంధం కలిగియుంటుంది?

## ప్రవచన దర్శనాల్లోని జీవులు

| యెహెజ్కేలులో కన్పించిన జీవులు (యెహెజ్కేలు 1; 10) | | యోహాను చూచిన జీవులు (ప్రకటన 4) | | యెషయా చూచిన జీవులు (యెషయా 6) |
|---|---|---|---|---|
| నాలుగు జీవులు | → | నాలుగు జీవులు | | (సంఖ్య ప్రస్తావించబడలేదు) |
| కన్నులతో నిండియున్నవి | → | కన్నులతో నిండియున్నవి | | (కన్నులు ప్రస్తావించబడలేదు) |
| ప్రతిజీవికి నాలుగు ముఖాలున్నాయి | → | నాలుగులో ఒక్కొక్కదానికి ఒక్కో ముఖం | | (ముఖాలు ప్రస్తావించ బడలేదు) |
| నాలుగు రెక్కలు | | ఆరేసి రెక్కలు | ← | ఆరేసి రెక్కలు |
| ఎగురుతున్నాయి | | దేవుని స్తుతించుచున్నాయి | ← | దేవుని స్తుతించుచున్నాయి |
| కెరూబులు | | (పేరు చెప్పబడలేదు) | | సెరాపులు |



సింహాసనము చుట్టునున్న దృశ్యం (4:2–8)



యోహాను చూచిన జీవులు (4:5–8)



సింహాసనము ఎదుట ఒక పెద్ద తన కిరీటాన్ని వేయటం (4:10)